10 న ఎన్నికల సన్నాహక సమావేశం

మాట్లాడుతున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

- పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

ధర్మారం,మార్చి 8: ఈనెల 10న మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ఈశ్వర్‌ను పార్టీ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత తొలిసారి మండలానికి రాగా నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడారు. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు ధర్మారంలో సమావేశం నిర్వహించడానికి నిర్ణయించినట్లు తెలిపారు. మండలంలోని పార్టీ ముఖ్యనాయకులు సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు. ఎన్నికల సందర్భంగా పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రచార సరళి, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. సమావేశానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ముఖ్య నాయకులకు సూచించారు. ఆయన వెంట ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, పీఏసీఎస్ చైర్మన్లు ముత్యాల బలరాం రెడ్డి, నోముల వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ మిట్ట తిరుపతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్, నాయకులు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, పూస్కూరు జితేందర్ రావు, పూస్కూరు రామారావు, పాకాల రాజయ్య, సాన రాజేందర్, నేరెళ్ల చిన్న లచ్చయ్య,పుర్ర గంగయ్య,ఆవుల శ్రీనివాస్, ఆవుల వేణు, మానుపాటి సాగర్, దూడ రాజు, ధర్మాజీ నరేశ్, గూడూరి లక్ష్మణ్ పాల్గొన్నారు.

'అవినీతి ఆరోపణలపై చర్చించాలి'

ముత్తారం, మార్చి 8: ముత్తారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రూ. 43 కోట్ల అవినీతి జరిగిందని వస్తున్న ఆరోపణల నేపథ్యంలో దానిపై చర్చ జరిపిన తరువాతే తీర్మానంపై సంతకాలు చేస్తామని విండో మాజీ వైస్ చెర్మన్ పోతుపెద్ది రమణారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. గురువారం సహకార సంఘం పాలక వర్గ సమావేశం జరుగుతుండగా బయటకు వెళ్లింది బీఆర్ఎస్ డైరెక్టర్లు కాదని, కాంగ్రెస్ వారేనని తెలిపారు. గత సమావేశం కోరం లేక వాయిదా పడడంతో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో కూడా కాంగ్రెస్ డైరెక్టర్లు మధ్యలోనే వెళ్లిపోయారన్నారు. తాము మధ్యాహ్నం ఒంటి గంట వరకు సమావేశంలోనే ఉన్నామని స్పష్టం చేశారు. కానీ దానిని తప్పుదారి పట్టిస్తూ తామే ముందు సమావేశం నుంచి వెళ్లిపోయినట్లుగా ప్రచారం చేయించారని అన్నారు. తీర్మానంపై కేవలం చెర్మన్ సంతకం మాత్రమే ఉండగా, సమావేశం నుంచి ముందుగానే వెళ్లిపోయిన డైరెక్టర్ల ఇండ్ల వద్దకు వెళ్లి సంతకాలు సేకరించారని ఆరోపించారు. అవినీతి ఆరోపణలపై చర్చ జరగాలని, నేరం రుజువైతే చట్టం వేసే శిక్షకు గత పాలక వర్గ సభ్యులందరం బాధ్యులమవుతామని తెలిపారు. అంతేగాని చర్చ జరపకుండా తీర్మానించాలని ప్రయత్నించడం సరికాదన్నారు. ఆయన వెంట పీఏసీఎస్ డైరెక్టర్ గిరి వీరేందర్ ఉన్నారు.

ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలి

రామగిరి, మార్చి 8: ఏరియాలోని గనులకు నిర్దేశించి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు సూచించారు. శుక్రవారం తన కార్యాలయంలో సంబంధిత అధికారులతో బొగ్గు ఉత్పత్తి, రవాణాపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఓసీపీ-1,2 గనుల ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా, ఓబీ లక్ష్యాల అంశాలపై చర్చించారు. వివిధ విభాగాల పనితీరును విశ్లేషించారు. కార్యక్రమంలో ఇంజినీర్ ఎలీషా, ఫైనాన్స్ ఏజీఎం శ్రీనివాసులు, ఎస్వోటు జీఎం రఘుపతి, పీవోలు రాధాకృష్ణ, రమేశ్, వెంకటరమణ, చంద్రశేఖర్, కర్ణ, పద్మరాజు, ఐలయ్య, రవీందర్ రెడ్డి, ఇంజినీర్ శ్రీనివాస్, నాగరాజు, మేనేజర్ ఉదయ్ హరిజన్, రామారావు, సత్యనారాయణ, నాగేశ్వరరావు, ఎస్వో లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311806-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ధర్మారం : విప్ లక్ష్మణ్ కుమార్‌ను సన్మానిస్తున్న నాయకులు

ఓదెల: శివగట్టు మల్లన్న ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

కాల్వశ్రీరాంపూర్: శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు

మార్మోగిన హరనామస్మరణ

- వైభవంగా మహాశివరాత్రి వేడుకలు
- భక్తులతో పోటెత్తిన ఆలయాలు

పెద్దపల్లి/పెద్దపల్లి కమాన్/పెద్దపల్లి రూరల్, మార్చి 8 : మహా శివరాత్రి వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు, శివనామ స్మరణతో ఆల యాలు మార్మోగాయి. పెద్దపల్లిలోని శ్రీమద్ల రామ లింగేశ్వరాలయంలో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్ ప్రత్యేక పూజలు చేశారు. రైల్వేస్టేషన్ రోడ్‌లోని శివ పంచాయతన ఆలయంలో బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో జ్యోతిర్లింగ ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో శివాలయం కమిటీ చైర్మన్, కౌన్సిలర్ ఇల్లెందుల కృష్ణమూర్తి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు. పెద్దపల్లి మండలంలోని శివాలయాల్లో భక్తులు స్వామివారికి అభిషేకాలు చేశారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాట్లు చేశారు. పెద్దపల్లిలో మేరు సంఘం ఆధ్వర్యంలో శంకర్ దాసమయ్య ఉత్సవాలను శుక్రవారం నిర్వహించారు. ముత్యాల పోచమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. శోభాయాత్రగా వెళ్లి పట్టణంలోని అన్ని దేవాలయాల్లో అభిషేకాలు చేశారు.

ఓదెల మల్లన్న ఆలయంలో

ఓదెల, మార్చి 8: జిల్లాలోనే పెద్ద శైవక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన ఓదెల మల్లికార్జునస్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. స్వామివారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేదపండితులు దూపం వీరభద్రయ్య, మఠం భవానీప్రసాద్, పంచాక్షరి, గంగాధర్, నర్సింహాచార్యులు, అభిషేక్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఆలయాలను దర్శించుకున్న ఎమ్మెల్యేలు

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి, చెన్నూర్ ఎమ్మెల్యేలు విజయరమణారావు, వివేక్‌వెంకటస్వామి వేర్వేరుగా పలు ఆలయాలను దర్శించుకున్నారు. ఎమ్మెల్యే విజయరమణారావు ఉప్పరపల్లిలోని శివగట్టు మల్లికార్జునస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కుటుంబ సభ్యులతో కలిసి ఓదెల మల్లికార్జునస్వామి ఆలయంలో పూజలు చేశారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

శివపార్వతుల కల్యాణోత్సవం

జూలపల్లి, మార్చి 8 : జూలపల్లి, కోనరావుపేట, వడ్కాపూర్‌లో శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహించారు. మండల కేంద్రంలో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, రాజరాజేశ్వరస్వామి ఆలయ నిర్మాణ దాత, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్ల మనోహర్‌రెడ్డి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. ఇక్కడ వైస్ ఎంపీపీ మొగురం రమేశ్, ఎంపీటీసీలు అమరగాని మమత, దండె వెంకటేశం, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, నాయకులు దారబోయిన నరసింహం, పొట్టాల మల్లేశం, కూసుకుంట్ల మంగ, కొప్పుల మహేశ్ పాల్గొన్నారు.

ఎలిగేడు, మార్చి 8: ఎలిగేడు శివాలయం, లాలపల్లిలో శ్రీ మల్లికార్జునాలయం, రాముల-ర్యాకల్‌దేవ్‌పల్లి నాగలింగేశ్వరాలయం, ధూళికట్ట శివాలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు చేశారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

కాల్వశ్రీరాంపూర్, మార్చి8 : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా హరనామస్మరణతో ఆలయాలన్నీ మార్మోగాయి. శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. జగత్ మహామునీశ్వర స్వామి ఆలయంతో పాటు శివాలయాలు భక్తులతో రద్దీగా కనిపించాయి. పలు ఆలయాల్లో శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహించారు.

ధర్మారం మండలంలో..

ధర్మారం, మార్చి8: మండలంలో శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. రచ్చపల్లిలో సాంబశివుడి బ్రహ్మోత్సవాల సందర్భంగా చివరి రోజు రథోత్సవం నిర్వహించారు. మాజీ మంత్రి, పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ వేడుకలకు హాజరుకాగా, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ బలరాంరెడ్డి తో కలిసి సాంబశివుడి ఆలయంతో పాటు శ్రీ రామాలయంలోని మల్లన్న గుడిని సందర్శించారు. అనంతరం ఈశ్వర్ దంపతులు నంది మేడారంలోని అమరేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ కమిటీ చైర్మన్ మణిశర్మ, సభ్యులు ఈశ్వర్, ఎంపీపీ దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్లు ముత్యాల బలరాం రెడ్డి, నోముల వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, ఎంపీటీసీలె బెల్లాల రోజా రాణి - లక్ష్మణ ప్రసాద్, మిట్ట తిరుపతి, నాయకులు పాల్గొన్నారు.

శివాలయాల్లో విప్ లక్ష్మణ్ కుమార్ పూజలు

మండలంలోని పలు శివాలయాల్లో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజల అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీల బాధ్యులు సన్మానించారు.

కమాన్‌పూర్, మార్చి 8: మండలంలో మహా శివరాత్రి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కమాన్‌పూర్‌లోని చంద్రశేఖరస్వామి, జూలపల్లిలోని మల్లికార్జున స్వామి ఆలయాల్లో భక్తులు దీపారాధన చేశారు.

ముత్తారం, మార్చి 8: మండలంలో శివరాత్రి వేడుకలు అంగరంగవైభవంగా నిర్వహించారు. అడవిశ్రీరాంపూర్‌లో వీర బ్రహ్మేంద్రస్వామి కల్యాణోత్సవం నిర్వహించారు. మచ్చుపేటలోని బహుగుళ్ల గుట్ట వద్ద భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి పూజలు చేశారు. చొప్పరి సదానందం, గోవిందుల పద్మ ఆనంద్ భక్తులకు నీరు, పండ్లు పంపిణీ చేశారు.

ఆలయాల్లో భక్తుల పూజలు

రామగిరి, మార్చి 8 : బేగంపేటలోని శ్రీ రామలింగేశ్వరస్వామి, భక్త మార్కండేయ స్వామి, నాగుల మల్లికార్జున స్వామి, కల్వచర్లలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయం, సెంటినరీకాలనీలోని త్రయంబకేశ్వరస్వామి ఆలయాల్లో కల్యాణోత్సవం నిర్వహించారు.

పోటెత్తిన భక్తజనం

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 8: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గోదావరిఖని గోదావరిలో పుణ్య స్నానాలకు భక్తజనం పోటెత్తారు. తెల్లవారుజాము నుంచి భక్తులు సమ్మక్క సారలమ్మ గద్దెల ఒడ్డున, బ్రిడ్జి కింద నదిలో పుణ్యస్నానాలు ఆచరిం చారు. అక్కడే ఉన్న శివుని విగ్రహాన్ని, గంగాదేవి ఆలయాన్ని దర్శించుకున్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

జ్యోతినగర్, మార్చి 8: ఎన్టీపీసీ, రామగుండం పట్టణంలోని పలు ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని శ్రీ హరిహర దేవాలయం ప్రాంగణంలోని ఉమామహేశ్వరాలయంలో అర్చకుడు రాంపెల్లి వామశర్మ స్వామివారికి అభిషేకాలు చేశారు. శివ కల్యాణం నిర్వహించారు. టౌన్‌షిప్‌లోని ఉద్యోగులు కుటుంబ సమేతంగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే విలేజ్ రామగుండంలోని కాశీవిశ్వేశ్వరాలయం, ఒంకారేశ్వరాలయంలో అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే దంపతులు

జనగామ ఆలయ అభివృద్ధికి కృషి

కోల్‌సిటీ, మార్చి 8 : జనగామ త్రిలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ తెలిపారు. గోదావరిఖని శివారు జనగామలోని ప్రసిద్ధ రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని శుక్రవారం ఆయన సందర్శించి మహా శివ రాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే దంపతులకు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో పూజలు చేశారు. ఆయన వెంట ఉత్సవ కమిటీ సభ్యులు పలువురు ఉన్నారు.

మంథని : గోదావరిలో పుణ్యస్నానాలు చేస్తున్న భక్తులు

శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు

గోదావరికి పోటెత్తిన భక్తులు

మంథని, మార్చి 8: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మంథని గోదావరికి భక్తులు పోటెత్తారు. నదిలో పుణ్య స్నానాలు ఆచరించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. నది తీరంలో మహిళలు సైకత లింగాలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయాలను దర్శించుకొని పూజలు, అభిషేకాలు చేశారు. స్థానిక శ్రీ భిక్షేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలీసులు ఉదయం నుంచే కార్లు, ఆటోలు, ఇతర పెద్ద వాహనాలు గోదావరి తీరం వరకు వెళ్లకుండా ఎస్ఎల్‌బీ ఫంక్షన్ వద్ద నిలిపి వేశారు. శ్రీ ఓంకారేశ్వర, శ్రీ నీలేశ్వర-సిద్ధేశ్వరాలయాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికలపై వేద పండితులు శివ పార్వతుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి మంథనికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రావడంతో పట్టణంలోని ప్రధాన చౌరస్తాలు రద్దీగా కనిపించాయి.

మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన మంత్రి

గోదావరి తీరంలో పుణ్యస్నానాలకు వచ్చే భక్తుల కోసం మంథని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీరాంభట్ల సంతోషిణి- శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు.

రేపు పుష్కర బ్రహ్మోత్సవాలు

ధర్మారం,మార్చి8 : మండల కేంద్రంలోని శ్రీసీతా రామచంద్ర స్వామి ఆలయంలో ఈనెల 10నుంచి13 వరకు బ్రహ్మోత్సవ సహిత పుష్కరోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పూస్కూరు పద్మజ, సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయం నిర్మించి 12 ఏళ్లు కావస్తున్న నేపథ్యంలో పుష్కర బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

పెద్దపల్లి కమాన్ : శ్రీమద్ల రామలింగేశ్వరాలయంలో భక్తుల క్యూ

ఫర్టిలైజర్‌సిటీ : గోదావరిఖని గోదావరి తీరంలో భక్తజనం



జూలపల్లి : తలంబ్రాలు, పట్టు వస్త్రాలు తీసుకువస్తున్న ఎంపీపీ, నల్ల మనోహర్‌రెడ్డి

శారదా కాంప్లెక్స్‌లో అగ్ని ప్రమాదం

పెద్దపల్లి టౌన్, మార్చి 8 : పట్టణంలోని జెండా సమీపంలోగల శారదా కాంప్లెక్స్‌లో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో మూడు షాపులు దగ్ధమయ్యాయి. శుక్రవారం ఉదయం సుమారు ఐదు గంటల సమయంలో పోగతో కూడిన మంటలు రావడంతో గుర్తించిన మున్సిపల్ సిబ్బంది వెంటనే పోలీసులు, ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. పెద్దపల్లి సీఐ కృష్ణ, ఎస్ఐ లక్ష్మణ్‌రావు, ఫైర్ సిబ్బంది మంటలు చల్లార్చేందుకు తీవ్రంగా శ్రమించారు. మంటలు అదుపులోకి రాకపోవడంతో మంథని, రామగుండం ఫైర్ స్టేషన్ల నుంచి ఫైర్ ఇంజిన్లను రప్పించారు. ఎక్స్‌కవేటర్ సాయంతో షెటర్ పగుల గొట్టి మంటలను అదుపులోకి తెచ్చారు. అప్పటికే శ్రీ సూర్య మెబైల్స్, ఆర్ఆర్ పూజా సామగ్రి, వెంకటరమణ షాపులోని వస్తువులు కాలిపోయాయి. ఇతర షాపులకు మంటలు వ్యాపించకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారు. పోలీసులు ప్రాథమిక అంచనా, సమాచారం మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఇక్కడ పెద్దపల్లి మున్సిపల్ సిబ్బంది, రామగుండం, మంథని, పెద్దపల్లి ఫైర్ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

మంటలు చల్లార్చుతున్న ఫైర్ సిబ్బంది

ఓసీపీ-3 సందర్శన

యైటింక్లయిన్ కాలనీ, మార్చి 8 : సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్ అండ్ పా) ఎన్‌వీకే శ్రీనివాస్ శుక్రవారం ఓసీపీ-3 ప్రాజెక్టును సందర్శించారు. ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణతోకలిసి వ్యూ పాయింట్ ద్వారా ప్రాజెక్టు పని స్థలాలను పరిశీలించడంతోపాటు మ్యాప్ ద్వారా బొగ్గు నిల్వలు, రక్షణ సూత్రాల అమలు, వార్షిక లక్ష్య సాధన తదితర అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. వార్షిక లక్ష్య గడువు మరో 22రోజులు ఉందని ఈ సమయంలో వెనుకబడిన ఉత్పత్తిని రోజువారిగా నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. లక్ష్య సాధనకు అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి పని స్థలాలను మెరుగుపరుచుకోవడంతోపాటు యంత్రాల పని గంటలను పెంచడంపై దృష్టి సారించాలని సూచించారు. ఆయన వెంట ప్రాజెక్టు అధికారి మధుసూధన్, ఇంజినీర్ నర్సింహరావు, ఎస్ఓటుజీఎం బచ్చ రవీందర్, మేనేజర్ రమేష్, డీజీఎంలు రాజేంద్రప్రసాద్, ధనుంజయ్, మురళీకృష్ణ తదితరులు ఉన్నారు.

మహిళా ఉద్యోగులకు సన్మానం

గోదావరిఖని, మార్చి 8: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో సివిక్ పనులు నిర్వహిస్తున్న సివిల్ డిపార్ట్‌మెంట్ మహిళా ఉద్యోగులకు ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ స్వీట్లు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. ఏరియా దవాఖానలో పని చేస్తున్న మహిళల కు స్వీట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎస్వోటు జీఎం రామ్మోహన్, ఏజీఎం నాగేశ్వరరావు, ఆంజనేయ ప్రసాద్, సర్వే అధికారి ప్రభాకర దుర్గ ప్రసాద్, శ్రీనివాస్, వసంత్‌కుమార్, రాంచందర్ తదితరులున్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఎలిగేడు : అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

ఎలిగేడు, మార్చి 8: మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే విజయరమణారావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. నర్సాపూర్, నారాయణపల్లి, ముప్పిరితోట, లాలపల్లి, బురహన్‌మియాపేటలో అంతర్గత రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమాల్లో జడ్పీ వైస్ చైర్‌పర్సన్ మండిగ రేణుక-రాజనర్సయ్య, నాయకులు సామ రాజేశ్వర రెడ్డి, నరహరి సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచులు కొండ తిరుపతిగౌడ్, గుడుగుల మహేందర్, పెద్దపల్లి దేవరాజ్, మండిగ రాజనర్సయ్య, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దుగ్యాల సంతోష్‌రావు, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. ఎలిగేడులో నానేస్తు చారిటబుల్ ట్రస్టు నిర్మించిన సేవాభవనాన్ని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ప్రారంభించారు. ఎలిగేడు హైస్కూల్‌లో 1987-88వ బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు 12 ఏళ్ల క్రితం ట్రస్టు ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ట్రస్టు సభ్యులు సన్మానించారు. ట్రస్టు అధ్యక్షుడు పెంట శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్‌పర్సన్ మండిగ రేణుక-రాజనర్సయ్య, ట్రస్టు సభ్యుడు భూరి విరాళ దాత అర్శనపెల్లి రాజేశ్వరరావు(సిడ్నీ), కార్యదర్శి వెంగళ దాసు అశోక్, పూర్వాధ్యక్షుడు కట్ల సత్యనారాయణ, సభ్యులు పాల్గొన్నారు. లాలపల్లి, సుల్తాన్‌పూర్‌లో నిర్వహించిన మహిళా దినోత్సవాల్లో ఎమ్మెల్యే విజయరమణారావు పాల్గొని కేక్ కట్‌చేశారు. మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళలతో సాధికారత ప్రతిజ్ఞ చేయించారు. మాజీ సర్పంచులు సింగి రెడ్డి ఎల్లవ్వ-రాజేశ్వరరెడ్డి, అర్శనపెల్లి వెంకటేశ్వర రావు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉప్పరపల్లిలో సీసీ రోడ్డు పనుల ప్రారంభం

ఓదెల, మార్చి 8: ఉప్పరపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే విజయరమణారావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గోపు లావణ్య-నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్‌లు పల్లె ఓదెలు, కొప్పుల రవి, నాయకుల హరినాథ్, మూల ప్రేంసాగర్‌రెడ్డి, బైరి రవిగౌడ్ పాల్గొన్నారు.

రోడ్డు పనుల ప్రారంభం

ముత్తారం, మార్చి 8: అడవిశ్రీరాంపూర్, మచ్చుపేట లో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం ప్రారంభించారు. పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మహిళ మండలి అధ్యక్షురాలు గోవిందుల పద్మ, నాయకులు మద్దెల రాజయ్య, వాజిద్ పాషా, పాల్గొన్నారు.

'నృత్య ఖని'లో మహిళా దినోత్సవం

కోల్‌సిటీ : ఆశీర్వచనాలు తీసుకుంటున్న కూచిపూడి చిన్నారులు

కోల్‌సిటీ, మార్చి 8: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరిఖని శ్రీ కోదండ రామాలయం ఆవరణలోగల నృత్యఖని అకాడమీలో వేడుకలు నిర్వహించారు. అకాడమీ శిక్షకురాలు, అంతర్జాతీయ కూచిపూడి నృత్యకళాకారిణి గుమ్మడి ఉజ్వల ఆధ్వర్యంలో 'అమ్మ పూజ' కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా చిన్నారులు తమ తల్లులకు పాదపూజ చేసి ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

రామగిరి, మార్చి 8: మహిళా దినోత్సవం సందర్భంగా రత్నాపూర్‌లో మహిళా కార్మికులను సన్మానించారు. మంథని డీఎల్పీవో అటుకాపురం శంకర్, ఎంపీటీసీ ధర్మల రాజ సంపత్, మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమా పీవీ రావు, బోగే లింగయ్య, సెక్రెటరీ కరీ మాబేగం, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ శరణ్యకు సన్మానం

లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్యను సన్మానించారు. క్లబ్ బాధ్యులు రాజి రెడ్డి, పోచం, మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణా రెడ్డి, సత్తిరెడ్డి, కళాధర్ రెడ్డి, మారుతి, తీగల శ్రీధర్, దొంతుల సురేశ్, కేశవరావు ప్రతాపరెడ్డి ఉన్నారు.

కమాన్‌పూర్, మార్చి 8: అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం కమాన్‌పూర్, జూలపల్లిలో సేవ